# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8




# నేడు హైదరాబాదులో మెస్సీ ఈవెంట్...


- హైదరాబాద్‌కు రానున్న ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ
- ‘గోట్ ఇండియా టూర్ 2025’లో భాగంగా నగరంలో పర్యటన
- సాయంత్రం 7:30 గంటల కల్లా స్టేడియానికి రాక
- గంటపాటు మైదానంలో అభిమానుల మధ్య ఉండనున్న మెస్సీ
- యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా చిన్నారులతో ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్ పెన్ పవర్:ఫుట్‌బాల్ ప్రపంచ దిగ్గజం, అర్జెంటీనా స్టార్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్ నగరానికి రానున్నాడు. ‘గోట్ ఇండియా టూర్ 2025’లో భాగంగా ఆయన హైదరాబాద్‌లో పర్యటించనుండటంతో అభిమానుల్లో అమితమైన

-మిగతా 2లో

## నేను కూడా సీఎం అవుతా... ఒక్కొక్కరి తోలు తీస్తా

- బీఆర్ఎస్ నేతలను గుంటనక్కలతో పోల్చిన కవిత
- అవినీతి చిట్టా విప్పుతానంటూ హెచ్చరిక
- తాను హరీశ్ ను విమర్శిస్తే బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని మండిపాటు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నేతలపైనా, బీజేపీపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తే నేతల అవినీతి చిట్టా మొత్తం విప్పుతానని, గుంటనక్కల్లాంటి వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.“కాంగ్రెస్‌తో కలిసి నేను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై

-2 లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్

- హైదరాబాద్ నగరానికి వచ్చిన అఖిలేశ్ యాదవ్
- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో భేటీ
- అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ నగర పర్యటనలో ఉన్న అఖిలేశ్ యాదవ్, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు జాతీయ రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అఖిలేశ్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. సుప్రీం ఆదేశాలతో జూబ్లీహిల్స్ పీఎస్ కు ప్రభాకర్ రావు

- సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్‌రావు
- ఉదయం జూబ్లీహిల్స్ పీఎస్ కు చేరుకున్న మాజీ ఐపీఎస్
- ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీంకోర్టు అనుమతి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితు డిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు ఈ రోజు సిట్ ఎదుట లొంగిపోయారు. ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ప్రభాకర్ రావు.. సిట్ అధికారుల ముందు హాజరయ్యారు. నిన్న సుప్రీంకో ర్టులో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భం గా సిట్ న్యాయ వాది వాదనలు వినిపిస్తూ, ప్రభాకర రావు విచారణకు సహకరించడం లేదని, మొబైల్, ల్యాప్ టాప్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను మెమరీ మొత్తం డిలీట్ చేసి అప్పగిం చారని పేర్కొన్నారు. ఆయన నుంచి సమాచారం రాబట్టేందుకు ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణకు అప్పగించాలని కోరారు. దీనికి సానుకూ లంగా స్పందించిన అత్యున్నత న్యాయ స్థానం.. వారం రోజుల కస్టోడియల్ విచారణకు అనుమతినిచ్చింది.

ఆ తర్వాత వచ్చే రిపోర్టుపై మళ్లీ విచారణ చేస్తామని పేర్కొంది. ఈ సందర్భంగా ప్రభాకర్ రావుకు భౌతికంగా ఎలాంటి హాని జరగకుండా చూడాలని, చట్టప్రకారం దర్యాప్తు చేయాలని అధికారులకు సూచించింది.

# నేడు హైదరాబాదులో మెస్సీ ఈవెంట్...

- మొదటి పేజి తరువాయి

ఉత్సాహం నెలకొంది. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను ఈవెంట్ ఆర్గనైజర్ అనుత్తమ్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.అనుత్తమ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సాయంత్రం 5:30 గంటల నుంచే స్టేడియంలో సంగీత కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మెస్సీ సాయంత్రం 7 నుంచి 7:30 గంటల మధ్యలో స్టేడియానికి చేరుకుంటాడు. సుమారు గంటపాటు మైదానంలో అభిమానుల మధ్య గడపనున్నాడు. "అభిమానుల కోసం చాలా వినోదాత్మక కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. మెస్సీ గంటపాటు మనతో ఇక్కడే ఉంటాడు" అని అనుత్తమ్ రెడ్డి వివరించారు.ఈ పర్యటనలో భాగంగా మెస్సీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటాడని ఆయన తెలిపారు. ముఖ్యంగా యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ హోదాలో చిన్నారులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తాడని పేర్కొన్నారు. కాగా, మెస్సీ రాక సందర్భంగా భాగ్యనగరంలో భారీ ఏర్పాట్లు చేశారు. తమ అభిమాన ఆటగాడిని ప్రత్యక్షంగా చూసేందుకు ఫుట్‌బాల్ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## నేను కూడా సీఎం అవుతా... ఒక్కొక్కరి తోలు తీస్తా

- మొదటి పేజి తరువాయి

ఆరోపణలు చేస్తున్నానని అంటున్నారు. అలాంటి గుంటనక్కలకు చెబుతున్నా.. నాపై అనవసరంగా దాడి చేస్తే మీ చిట్టా మొత్తం విప్పుతా. ఇది జస్ట్ టాస్ మాత్రమే, అసలైన టెస్ట్ మ్యాచ్ ముందుంది" అని కవిత వ్యాఖ్యానించారు. తాను కూడా ఏదో ఒకరోజు ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. "ఆడపిల్ల కదా అని తేలిగ్గా తీసుకుంటున్నారేమో.. ఒక్కొక్కరి తోలు తీస్తా. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ జరిపిస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు.బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూములను నివాస భూములుగా మార్చారని, ఉద్యమ సమయంలో చాలా మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించే... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు. హరీశ్ రావుపై తాను ఆరోపణలు చేస్తే... బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. తన భర్త ఫొటో చూపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

**కరీంనగర్:** పెన్ పవర్:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిఎన్ ఎస్ ఎస్, లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు మరియు శంకరపట్నం మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.
ఈ ఉత్తర్వులు శుక్రవారం 14-12-2025 ఆదివారం వరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# కోహెడ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటున్న బందెల సుజాత, బాలకిషన్



**హైదరాబాద్ పెన్ పవర్:**కోహెడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బందెల సుజాత, బాలకిషన్ ప్రజల నుంచి విశేష స్పందన: కోహెడ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బందెల సుజాత, బాల కిషన్ గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని బందెల సుజాత, బాలకిషన్ గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని బాదుగుల చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాటు మరియు బాదుగుల చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల.. బందెల సుజాత బాలకిషన్ కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. బందెల సుజాత బాలకిషన్ ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, కోహెడ గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి బందెల సుజాత, బాలకిషన్ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం
లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న బందెల సుజాత, బాలకిషన్ భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి బందెల సుజాత, బాలకిషన్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని కోహెడ గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం సెక్రటేరియట్ ముట్టడిస్తా..

**వనపర్తి:** పెన్ పవర్:రేవంత్ పాలనలో రైతాంగం రోడ్డు ఎక్కింది.గ్రామ గ్రామాన మన అభివృద్ధి మాత్రమే ఉంది. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిరెండవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మండలం కాసింనగర్,నాగమ్మ తండా,కేంద్రీయ తండా గ్రామాల బి.ఆర్.ఎస్ అభ్యర్థులు రెవెల్లి.రాములు,గోవిందు నాయక్ శక్రునాయక్ తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈప్రాంత సాగు నీటి కోసం 50కోట్లు మంజూరి చేయించి "రామన్న గట్టు రిజర్వాయర్"నిర్మాణం కోసం పూనుకున్నాం అని దురదృష్టం ప్రభుత్వం అధికారం కోల్పోవడం వల్ల ముందుకు సాగలేదని ఈ ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణం నిర్లక్ష్యం చేస్తుందని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.
రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టకపోతే ప్రజలతో కలసి సెక్రటేరియట్ ముట్టడిస్తా అని హెచ్చరించారు.
ఏనాడైనా కె.సి.ఆర్ హయాములో యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కినారా కానీ నేటి ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు రోడ్డు పాలైనారని,కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని,మద్దతు ధర,బోనస్ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇన్ని కష్టాలు అనుభవించి కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రేవంత్ రెడ్డి మేము ఎన్ని తప్పులు చేసిన ప్రజలు మాకు మద్దతు ఇచ్చారని సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. గ్రామ పంచాయతీలను రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గట్టు యాదవ్,రమేష్ గౌడ్,విజయ్ కుమార్,వేణు గోపాల్,గంధం.పరంజ్యోతి,దేవర్ల.నరసింహ,చిట్యాల.రాము,ఏర్వ.సాయిప్రసాద్, బండారు.కృష్ణనాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్ ,మంద.రాము,మునికుమార్,అలీమ్,నవాజ్ శిరువాటి.శంకర్, విశాల్ పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు పోలీసు కట్టుదిట్టమైన బందోబస్తు

**హైదరాబాద్ పెన్ పవర్:**వనపర్తి -4 ఆత్మకూరు-1 మొత్తం 5 కేంద్రాల్లో 1340 మంది అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSSసెక్షన్ అమలు వనపర్తి జిల్లాలో డిసెంబర్ 13, 2025 (శనివారం) రోజున జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష %-%2026 కోసం వనపర్తి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1340 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు.ఈ పరీక్షలు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షలు నిర్వహి స్తారని ప్రశాంతంగా జరిగేలా సంబంధిత పోలీసుఅధికారులకు భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవి. జిల్లాలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ సమగ్ర భద్రత ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీసు బందోబస్తు సిబ్బంది విధుల్లో ఉంటారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తారు. ప్రజలు పోలీసులకు సహకరించాలి, విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని ఎస్పీ అన్నారు.
పరీక్షా కేంద్రాల వద్ద 13-12-2025 ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు 163 BNSS.( సెక్షన్ 144) సెక్షన్ అమల్లో ఉంటుంది పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ వద్దని ఆమె సూచించారు.

# అంతారంలో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా ఎందుకు..

- గెలిచిన వార్డు సభ్యులకు ఇవ్వని నియామకపత్రాలు
- ఎన్నికల అధికారిపై చర్యలకు డిమాండ్
- జిల్లా కలెక్టర్, తాండూరు సబ్ కలెక్టర్కు వార్డుల సభ్యుల ఫిర్యాదు

**వికారాబాద్: పెన్ పవర్:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామంలో ఉపసర్పంచు ఎన్నిక చేయలేదు ఇందులో కాంగ్రెస్ నేతల ఒత్తిడి కనిపిస్తుంది. . ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులకు గెలుపు నియామకపత్రాలు అందకపోవడం వివాదాస్పదంగా మారింది. ఎన్నికల అధికారి ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేశారని వార్డు సభ్యులు ఆరోపించారు. శుక్రవారం తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్కు ఫిర్యాదు చేశారు. తాండూరు మండలం అంతారం గ్రామంలో గురువారం ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా డి.రవికుమార్ విధుల్లో ఉన్నారు. ఓటింగ్ కౌంటింగ్ తరువాత కాంగ్రెస్ మద్దతుతో జంగని లక్ష్మీ విజయం సాధించారు. వార్డు సభ్యులుగా బీఆర్ఎస్ మద్దతుదారులు 7 మంది సుందరి నాగమణి, దౌల్తాబాద్ అనిత, విజయేందర్, ప్రవీణ్ కుమార్, వడ్డె రవి, బీజే గోరేమ్మ, శేరి విజయేందర్ రెడ్డిలు గెలిచారు. ఎన్నికల తరువాత ఉపసర్పంచ్ను ఎన్నుకోవాల్సి ఉండగా ఎన్నికల అధికారి డి.రవీందర్ ఎన్నిక నిర్వహించలేదని వార్డు సభ్యులు ఆరోపించారు. బీఆర్ఎస్ తరుపున బీజే గోరెమ్మను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అధికారి ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించారని అన్నారు. పైగా గెలిచిన వార్డు సభ్యులకు నియామకపత్రాలు కూడా అందించలేదని తెలిపారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేశారని ఆరోపించారు. ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.

# నాగారం గ్రామ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్..

**హైదరాబాద్ పెన్ పవర్:**పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని, గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్-మమత,ల తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగారం గ్రామంలోని అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని, హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం,ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని, స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు..

# అంబర్ పేటలో కవిత పర్యటన

**అంబర్ పేట్: పెన్ పవర్:**అంబర్ పేట్ లోని చే నంబర్ బ్రిడ్జి కింద రోడ్డును తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ఎండ్లకేండ్లు పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి కింద రోడ్డును తాము పరిశీలిస్తామని షెడ్యూల్ లో పెట్టగానే రాత్రికి రాత్రే అధికారులు రోడ్డు వేశారని ఆమె అన్నారు.

జనం బాటలో భాగంగా హైదరాబాద్ లో మూడో రోజు మా పర్యటన కొనసాగుతోంది. ఇవ్వాల అంబర్ పేట్ లోని కాచిగూడలో ఉన్న జూనియర్ కాలేజ్, స్కూల్ ను పరిశీలించాం. 60 ఏళ్ల కింద కట్టిన ఈ బిల్డింగ్ లోనే స్కూల్, కాలేజీ ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. కొత్త బిల్డింగ్ కోసం నిధులు వచ్చినప్పటికీ దాన్ని కాదని ఈ భవనాన్ని కొనసాగిస్తున్నారు. కనీసం పెయింటింగ్ కూడా వేయలేదు. ఇక్కడ పరిస్థితి చూస్తే కచ్చితంగా కొత్త బిల్డింగ్ అవసరమన్నట్లుగా ఉందని అన్నారు.

ఇక్కడే రెండు ప్రైమరీ స్కూళ్లతో పాటు ఎస్టీ హాస్టల్ కూడా నడుపుతున్నారు. దీంతో చాలా బర్డెన్ అవుతోంది. దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు లేవు. మోడర్న్ ఎడ్యుకేషన్ వైపు మనం



వెళ్తున్నప్పటికీ ఇక్కడ దానికి అనుగుణంగా ఎలాంటి ఏర్పాట్లు లేవు. లైబ్రరీ వసతి లేదు. కంప్యూటర్లు కూడా అవసరమైనన్నీ లేవు. ఎంపీసీ, బైపీపీ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ కాలేజ్ వచ్చే వాళ్లంతా పేద పిల్లలే. వారికి మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయాలి. మధ్యాహ్న భోజనం కోసం బయటకు వెళ్తున్న స్టూడెంట్స్ మళ్లీ రావటం లేదు. దీంతో పాస్ పర్సెంటేజీ తక్కువగా ఉంటోంది. దీని పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. మిడ్ డే మీల్స్ పెట్టేందుకు ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే జాగృతి తరపున ఏదైనా సంస్థ ద్వారా భోజనం పెడతాం.

అందుకు కావాల్సిన పర్మిషన్ల కోసం కూడా మేము ప్రయత్నం చేస్తాం. ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా సరే టీచర్లు ఎంతో బాధ్యత గా పనిచేస్తున్నారు. వారికి చదువు తప్ప అన్ని ఎక్స్ ట్రా బర్డెన్లు పెడుతున్నారు. అయినా ఓపికతో పనిచేస్తున్న టీచర్లకు హృదయ పూర్వకంగా అభినందనలని అన్నారు.

# జాతీయ సంక్షోభాలపై పార్లమెంట్ లో చర్చ అవసరం

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం ప్రస్తుతం తీవ్ర అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటున్న దని ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశాలు పార్లమెంట్లో చర్చకు రాకపోవడం విచారకర మని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ డీజీసీఏ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన రెండేళ్లు అవుతున్నా, ఇండిగో మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఈ అంశంపై చర్చ తప్పనిసరి కావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలో కాలుష్యం 500కి పైగా ఏక్యూఐ చేరి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుండగా, దీనిపై కూడా ప్రభుత్వం మౌనం వహిస్తున్నద ని విమర్శించారు.దేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ

రూపాయి విలువ పడిపోవడం ఆందోళనకరమని, రూపాయి ఐసీయూలో ఉన్నట్లుగా అనిపిస్తుందన్నారు. నిరుద్యో గం పెరిగిందని, మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. పార్లమెంట్లో చర్చించాల్సిన అసలు సమస్యలను పక్కన పెట్టి, 150 సంవత్సరాల క్రితం అంశాలపై చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఎంపీ సలహా ఇచ్చారు. ఎంపీ రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం ఇవ్వకుండా దారి మళ్లించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఎన్నికల కమిషనర్ ఎంపికలో ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని, న్యాయవ్య వస్థపై గౌరవం ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఈ విషయాలను ప్రభుత్వం వ్యక్తిగతంగా కాకుండా దేశ ప్రయోజనంగా తీసుకొని చర్చకు రావాలని ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

# లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్ అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** లైంగిక వేధింపులకు పాల్పడిన జేఎన్టీయూ ప్రొఫెసర్ నె పోలీసులు అరెస్టు చేసి రిమాండం కు తరలించారు. కూకట్ పల్లి జేఎన్టీయూ లో మెకానికల్ ఇంజనీరింగ్ 55 ఏళ్ల ప్రొఫెసర్ తనను లైంగిక వేధిస్తున్నట్లు అదే విభాగంలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో కేపీహెచ్బీ పోలీసులు ప్రొఫెసర్ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.

# ఆయుర్వేద ఉత్పత్తులపై విస్తృత అవగాహన

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతీయ ప్రాచీన వైద్య విధానమైన ఆయుర్వేద ఉత్పత్తులపై విశృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డాబర్ ఇండియా మార్కెటింగ్ హెడ్ ఎథిక్స్ డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంస్థ నూతనంగా రూపొందించిన పంచరతన్ ను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 5000 వేలకు పైబడిన ఆయుర్వేద వైద్య విధానం పై ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయుర్వేద ఉత్పత్తులపై సమగ్ర పరిశోధన నిర్వహించి శాస్త్రీయ ఆధారాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆయుర్ శాఖ సహకారంతో ఆయుర్వేద వైద్య విధానము, ఆయుర్వేద ఉత్పత్తుల విశిష్టతను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ఆయుర్వేదాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జిల్లా, మండల గ్రామీణ స్థాయిలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.

# నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

**హైదరాబాద్ పెన్ పవర్:**అగ్రరాజ్యం అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారితో ఏర్పడ్డ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 27 వరకు తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జయంత్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎలక్టెడ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, నర్సిరెడ్డి సాయి, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు అభ్యసించి అగ్రరాజ్యంలో స్థిరపడ్డా మాతృభూమిపై ప్రేమతో 35 ఏళ్ల క్రితం తమ సంఘం ఆవిర్భవించిందని చెప్పారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలతో తెలుగు వారికి అన్ని రకాలుగా సేవలు చేయాలన్న లక్ష్యంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. హైదరాబాదు విశాఖపట్నం తో పాటు గ్రామీణ మండల ప్రాంతాలలో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ ఏడాది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ రాష్ట్ర మంత్రులు హాజరవుతారని చెప్పారు. ఈనెల 27న రవీంద్ర భారతిలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమం తో కార్యక్రమాలు ముగుస్తాయని చెప్పారు.

# శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన




**కరీంనగర్: పెన్ పవర్:**శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవిత కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టిఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మగవాళ్ల కష్టాలను అర్థం చేసుకున్న రాజ్యసభ ఎంపీ

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశంలో పురుషుల హక్కులు, సంక్షేమం కోసం దీర్ఘకాలం నుంచి నడుస్తున్న పోరాటానికి పార్లమెంటరీ మార్గం సుగమమైంది. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ డిసెంబర్ 6న 'నేషనల్ కమిషన్ ఫర్ మెన్ బిల్, 2025'ను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. . ఇది ప్రైవేట్ మెంబర్ బిల్. సాధారణంగా ప్రైవేటు మెంబర్ బిల్లులు ఆమోదం పొందడం దాదాపుగా అసాధ్యం. ఈ చట్టం ద్వారా పురుషుల హక్కులను కాపాడేందుకు స్వతంత్ర చట్టపరమైన సంస్థను ఏర్పాటు చేయాలని, లింగ-వివక్ష చూపని చట్టాలు అమలు చేయాలని, త్వరిత కోర్టులు, తప్పుడు కేసులకు కఠిన శిక్షలు విధించాలని ఎంపీ అశోక్ కోరుతున్నారు. భారతదేశంలో మహిళల హక్కుల కోసం నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ వంటి సంస్థలు ఉన్నప్పటికీ, పురుషుల సంక్షేమానికి ఎటువంటి ప్రత్యేక సంస్థ లేకపోవడంపై కొంత కాలంగా చర్చ జరుగుతోంది. డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ ప్రవేశ పెట్టిన ఈ బిల్, పురుషులు ఎదుర్కొంటున్న సమస్యలైన ఆత్మహత్యల రేటు పెరగడం, సెక్షన్ 498A , తప్పుడు కేసులు, కుటుంబ కోర్టుల్లో ఆలస్యాలు వంటి అంశాలను చర్చించి పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. డేటా ప్రకారం, భారతదేశంలో పురుషుల ఆత్మహత్యలు మహిళల కంటే ఎక్కువగా ఉన్నాయని, చట్టాలు లింగ-పక్షపాతంతో ఉన్నాయని అశోక్ కుమార్ వాదిస్తున్నారు.

**బిల్ ప్రధాన లక్ష్యాలు:**

నేషనల్ కమిషన్ ఏర్పాటు : పురుషుల హక్కులు, సంక్షేమం కోసం స్వతంత్ర చట్టపరమైన సంస్థను ఏర్పాటు చేయాలి. ఈ కమిషన్ ఫిర్యాదులు వినడం, చట్టాల సమీక్ష, విధాన సలహాలు ఇవ్వడం వంటి బాధ్యతలు చేపట్టాలి.

**లింగ-నిరపేక్ష చట్టాలు :** ఇప్పటి చట్టాల్లో (ఉదా: IPC సెక్షన్ 498A, డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్) ఉన్న లింగ పక్షపాతాన్ని తొలగించి, సమాన రక్షణ అందించాలి.

**త్వరిత కోర్టులు :** పురుషులపై తప్పుడు కేసులు, కుటుంబ వివాదాలకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి, విచ్ఛేదన, కస్టడీ కేసుల్లో ఆలస్యాలను తగ్గించాలి.

**తప్పుడు కేసులకు కఠిన శిక్షలు :** తప్పుడు ఆరోపణలు చేసినవారికి జరిమానాలు, జైలు శిక్షలు విధించాలి. ఇది సెక్షన్ 498A దుర్వినియోగం చేయడం ఆపుతుందని అంటున్నారు.

**ఇతర సలహాలు :** పురుషుల మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల నివారణ, కుటుంబ సంక్షేమ విధానాల సమీక్ష.

## వెంకటేశ్వర నగర్ కాలనీ

**హైదరాబాద్ పెన్ పవర్::** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రత్యేక చరిత్ర ఉందని కాలనీవాసులు అన్నారు. హైదరాబాదు మున్సిపాలిటీ సమయంలోనే ఈ ప్రాంతం కౌన్సిలర్ స్థాయిలో ఉండేదని నివాసులు గుర్తుచేశారు. ఆ తరువాత జిహెచ్ఎంసి ఏర్పాటుతో వెంకటేశ్వర నగర్ను ఇతర కాలనీలతో కలిపి వివేకానంద నగర్ డివిజన్లో విలీనం చేశారని తెలిపారు. వెంకటేశ్వర నగర్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని డివిజన్ పునర్వ్యవస్థీకరణలో అన్యాయం జరిగిందని నివాసులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన కొత్త డివిజన్ పునర్విభజనలో వెంకటేశ్వర నగర్ పేరును డివిజన్గా చేర్చకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమావేశంలో వెంకటేశ్వర నగర్ బ్లాక్ కమిటీలు, టెంపుల్ కమిటీలు, అఖిలపక్ష నాయకులు మరియు కాలనీవాసులు కలిసి 'వెంకటేశ్వర నగర్ జేఏసీ'ని ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర నగర్ను స్వతంత్ర డివిజన్గా ప్రకటించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ స్పష్టం చేసింది.

## అంబర్పేట్ - గోల్నాక సర్వీస్ రోడ్ ప్రారంభం....

**ట్రాఫిక్ ఇబ్బందులకు ఉపశమనం**

**హైదరాబాద్: పెన్ పవర్:**గత నాలుగేళ్లుగా అంబర్పేట్ నియోజకవర్గ పరిధిలోని చే నెంబర్ నుంచి గోల్నాక వైపు జరుగుతున్న రోడ్ పనుల కారణంగా అంబర్పేట్, ఉప్పల్, రామంతపూర్ పరిధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి ఈ సమస్యకు పరిష్కారం లభించింది. అంబర్పేట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చొరవ తో ఈ సర్వీస్ రోడ్ ప్రారంభమైంది.ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతల నరసింహారెడ్డి తెలిపారు. రోడ్డులో రాకపోకలు ప్రారంభమైన నేపథ్యంలో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.తరువాత బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూతనంగా ప్రారంభించిన ఈ సర్వీస్ రోడ్డును పరిశీలించారు.

## ఇండిగో సంక్షోభం.. నలుగురు అధికారులపై డీజీసీఏ వేటు

**న్యూ ఢిల్లీ డిసెంబర్ 12: పెన్ పవర్:**దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో లో సంక్షోభం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ సంక్షోభంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగానే నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్లపై వేటు వేసింది. అయితే, వీరి తొలగింపు వెనుక ఎలాంటి కారణాన్ని డీజీసీఏ పేర్కొనలేదు. డీజీసీఏ ఆగ్రహానికి గురైన ఆ నలుగురు విమానయాన భద్రత, కార్యాచరణను పర్యవేక్షిస్తుంటారు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగానే వీరిని తొలగించినట్లు తెలుస్తోంది.కాగా, గత పది రోజులకు పైగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇండిగోలో సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ప్రతి రోజూ వందలాది విమానాలు రద్దు, ఆలస్యమయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. ఈ సంక్షోభం నేపథ్యంలో రంగంలోకి దిగిన డీజీసీఏ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సంక్షోభానికి పర్యవేక్షణలో లోపాలే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసింది

## బీహార్‌లో ఆందోళన కలిగిస్తున్నహెచ్ఐవీ పాజిటివ్ కేసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**బీహార్ రాష్ట్రంలో హెచ్ఐవీ పాజిటివ్ కేసులు ఆందోళన కలిగి స్తున్నాయి. ఒక్క సీతామర్హి జిల్లాలోనే ఏకంగా 7,400 మందికిపైగా హెచ్ఐవీ పాజిటివ్‌గా తేలింది. వారిలో 400 మందికిపైగా చిన్నారులే ఉండటం గమనార్హం. జిల్లా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ షాకింగ్ వాస్తవాలు బయటపడ్డాయి. 400 మందికిపైగా పిల్లలకు వారి తల్లిదండ్రుల నుంచి వైరస్ సంక్రమించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇది చాలా ఆందోళనకరమైన పరిస్థితి అని వైద్య అధికారులు తెలిపారు. తల్లిదండ్రుల్లో ఎవరికి హెచ్ఐవీ ఉన్నా, పుట్టబోయే పిల్లలకు ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ పరిస్థితిపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ హసీన్ అక్తర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి నెలా సగటున 50 నుంచి 60 కొత్త హెచ్ఐవీ కేసులు నమోదవుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గుర్తించిన బాధితుల్లో దాదాపు 5,000 మంది రోగులకు వైద్య చికిత్స, మందులు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. హెచ్ఐవీపై ప్రజల్లో అవగాహన లేకపోవడమే ఈ పరిస్థితికి కారణంగా ఆయన పేర్కొన్నారు.


## హైదరాబాద్‌లో కొత్త కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్‌ను ప్రారంభించిన నాగార్జున, శ్రీలీల

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో ఎక్కువమంది విశ్వసించే ప్రముఖ ఆభరణాల కంపెనీలలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, నేడు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పంజాగుట్టలో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ ప్రాంతంలో బ్రాండ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ షో రూమ్ ను సినీ నటులు నాగార్జున, శ్రీలీల ప్రారంభించారు. ఈ షోరూమ్ కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన అద్భుతమైన డిజైన్ల శ్రేణిని అందిస్తుంది, వీటిలో ముహూరత్ (వివాహ ఆభరణాల శ్రేణి ), ముద్ర (చేతితో తయారు చేసిన యాంటిక్ ఆభరణాలు), నిమా (టెంపుల్ జ్యువెలరీ) మరియు మరెన్నో ప్రసిద్ధ స్వంత బ్రాండ్‌లు ఉన్నాయి. విలాసవంతమైన వాతావరణంలో కళ్యాణ్ జ్యువెలర్స్ అందించే వివిధ సిగ్నేచర్ జ్యువెలరీ శ్రేణి నుండి విస్తృతమైన డిజైన్ల కలెక్షన్ తో కొత్త షోరూమ్ ఈ ప్రాంతంలోని కస్టమర్లకు సాటిలేని షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది.

## తొలివిడతలో గెలుపుతో బాధ్యత మరింత పెరిగింది

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టమైందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలివిడతలో ఘనవిజయం సాధించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తల విజయం అని.. అన్ని వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని తెలియజేశారు. ఈ గెలుపుతో ప్రజల పట్ల తమ బాధ్యత మరింత పెరిగిందని, 2,3 దశల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయని మహేష్ గౌడ్ అన్నారు. ఓట్ చోరీతోనే తెలంగాణలో బిజెపి ఎంపిలు గెలిచారని, తెలంగాణలో 8 మందిని ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలిచింది ఎంత? అని బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలకు వేసిన ఓట్లు ఎక్కడికి పోయాయి? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతల బాగోతాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బయటపెడుతోందని, కవిత ఆరోపణలపై దర్యాప్తు జరపాలని సిఎం రేవంత్ రెడ్డిను కోరతానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# పోలింగ్ అధికారులకు శిక్షణ






**జయశంకర్ భూపాలపల్లి.డిసెంబర్ 12 పెన్ పవర్:**రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు, 2025 పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండలంలో 17.12. 2025 రోజున సర్పంచులకు మరియు వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున ఈరోజు మహదేవపూర్ మండలంలోని 162 పోలింగ్ స్టేషన్లకు ప్రిసైడింగ్ అధికారులుగా విధులు పడిన ఉద్యోగులకు మరియు 18 గ్రామపంచాయతీలకు స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు గా డ్యూటీ పడిన ఉద్యోగులకు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ విడత ఒకరోజు శిక్షణ నిర్వహించబడినది. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎన్నికల సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులది ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలుపుతూ పోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్కును ప్రతి ప్రిసైడింగ్ అధికారి తప్పకుండా చదవడమే కాకుండా అందులోని అన్ని నియమాలను పాటించాలని ఎంపీడీవో గారు సూచించారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆయన కోరారు, అంతేకాకుండా ప్రిసైడింగ్ అధికారిగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. మరియు ఎన్నికల విధులకు నియమించబడ్డ ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు, అభ్యర్థులకు అనుకూలంగా ఉండకూడదని ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల విద్యాధికారి ప్రకాష్ గారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ ఆఫీసర్ పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితా కాపీ, ప్రిసైడింగ్ అధికారి డైరీ , పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని , పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు ఇవ్వాలని చివరి వ్యక్తి ఓటు వేసిన తర్వాత ప్రిసైడింగ్ అధికారి క్యూ వద్దకు వెళ్లి ఎవరూ లేరని నిర్ధారించుకొని పోలింగ్ స్టేషన్ తలుపులు మూసి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను సీలు చేయాలి అని సూచించినారు. అనంతరం తహసిల్దార్ రామారావు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రమునకు వచ్చే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ తో పాటు ప్రభుత్వం అనుమతించిన ఏదేని ఫోటో గుర్తింపు కార్డును కూడా చూపమని కోరాలని ఈ విధంగా ఫోటో గుర్తింపు కార్డు కలిగి ఉన్న వారికి మాత్రమే పోలింగ్ కేంద్రంలోనికి ఓటు వేయుటకు అనుమతించాలని సూచించినారు. పోలింగ్ కేంద్రంలో జరిగిన ప్రతి సంఘటనను ప్రిసైడింగ్ అధికారి తనకు ఇవ్వబడిన డైరీలో రాయాలి అని తెలిపినారు. ఇట్టి ఒకరోజు శిక్షణ కార్యక్రమంనకు ప్రభాకర్ రెడ్డి మరియు మధుకర్ టీచర్లు టీఓటిలుగా వ్యవహరించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమమునకు ఏ. రవీంద్రనాథ్ ఎంపీడీవో, రామారావు తహసిల్దార్, ప్రకాష్ మండల విద్యాధికారి, హాజరు అయినారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న నటి.. సాయం చేయాలంటూ కరాటే కళ్యాణి రిక్వెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీటాలీవుడ్‌లో సహాయ నటిగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వాహిని అలియాస్ పద్మక్క ప్రస్తుతం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ ఐసీయూలో చికిత్స పొందుతున్న వార్త పరిశ్రమలో కలకలం రేపుతోంది. 1978లో జన్మించిన వాహిని, టెలివిజన్ ప్రేక్షకులకు 'జయ వాహిని' పేరుతో బాగా దగ్గరైంది. చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె అనేక తెలుగు, తమిళ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమాల కంటే టీవీ సీరియల్స్‌లో ఆమె ప్రయాణం మరింత బలంగా కొనసాగింది. జెమిని, ఈటీవీ వంటి ప్రముఖ చానెల్స్‌లో ప్రసారమైన అనేక సీరియల్స్‌లో నటిస్తూ మంచి గుర్తింపు సంపాదించారు. ఇటీవల ఆమె 'బహిర్భూమి' అనే సినిమాలో కూడా కనిపించారు.అయితే, ఈ టాలెంటెడ్ నటి ప్రస్తుతం రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గత కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి క్షీణించడంతో అవయవాల పనితీరులో లోపాలు కనిపించి ప్రస్తుతం ఐసీయూలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యుల ప్రకారం, వాహినికి జరుగుతున్న నిరంతర చికిత్స, కీమోథెరపీ, శస్త్రచికిత్సలు, ఐసీయూ కేర్ కోసం ?25 లక్షల నుంచి ?35 లక్షల మధ్య ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సినీనటి కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో భావోద్వేగంతో చేసిన పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. వాహిని తమ చిన్ననాటి స్నేహితురాలని, విజయనగరం లో మా ఇళ్లు పక్కపక్కనే ఉండేవని గుర్తుచేసుకున్న కళ్యాణి, ఇప్పుడు జీవన్మరణ పోరులో ఉన్న వాహినికి పరిశ్రమ, అభిమానులు తప్పకుండా చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అలాగే వాహినికి సంబంధించిన
ఫోన్‌పే, గూగుల్ పే నంబర్లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా షేర్ చేస్తూ ఆమెను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. కరాటే కళ్యాణి పోస్ట్ వైరల్ కావడంతో, హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అనేక మంది ఆమెకు ఆర్థిక సహాయం చేస్తూ పంపిన స్క్రీన్‌షాట్లను పంచుకుంటున్నారు. తెరపై చిరునవ్వుతో, సహజమైన నటనతో అందరిని అలరించిన వాహిని నిజజీవితంలో ఆరోగ్యంతో మళ్లీ తిరిగిరావాలని సినీ ప్రముఖులు, అభిమానులు కోరుకుంటున్నారు.

# ఛేంజ్ ఆఫ్ ల్యాండ్స్ జివోల మీద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంతకం పెట్టారు



**హైదరాబాద్ పెన్ పవర్:**
ఛేంజ్ ఆఫ్ ల్యాండ్స్ జివోల మీద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంతకం పెట్టారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.తనకు కూడా టైమ్ వస్తుందని తానును కూడా ఏదో రోజు సిఎం అవుతానని అన్నారు. బిఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పడం ఇంకా మొదలు పెట్ట లేదని, బిఆర్ఎస్ నేలతపై మరోసారి ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అవినీతిపై అరెస్టులు ఉంటాయని చెప్పి.. ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని, హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు ఎలా మాట్లాడుతారు? అని ప్రశ్నించారు. అగ్నికి ఆజ్యం పోసింది బిఆర్ఎస్ అని కవిత విమర్శించారు. తన భర్త ఫోటో చూపిస్తూ..బిజెఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని, అప్పుడే ఎందుకంత భయపడుతున్నారని నిలదీశారు టాస్ మాత్రమే వేశానని, అసలు కథ ముందుందని, వారి బెదిరింపులకు భయపడనని అన్నారు. పదేళ్లలో తాను ఒక్క రూపాయి కూడా లాభం పొందలేదని, తాను సిఎం అయితే 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తానని తెలియజేశారు. బిఆర్ఎస్ అవినీతి ప్రశ్నిస్తూ..సిఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చారని, బిఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూమిని.. నివాస భూమిగా మార్చారని మండిపడ్డారు. పోచం పల్లి ఫామ్ హౌస్ కేసును ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, మీరు చేసిన అక్రమాలను తనపై రుద్దొద్దని తనకు ఎవరితోనూ ఎలాంటి అండర్‌స్టాండింగ్ లేదని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఎంతో మందిని బెదిరించి డబ్బులు తెచ్చుకున్నారని కవిత ధ్వజమెత్తారు.

# ఎముకలు కొరికేలా చలి తీవ్రత..


**హైదరాబాద్ లో గణనీయంగా పడిపోయిన సాధారణ ఉష్ణోగ్రతలు**

**మొయినాబాద్ శివార్లలో 5.4డిగ్రీ సెంటీ గ్రేడ్ ,శెరిలింగం పల్లి ,ఇబ్రహీంపట్నంలో 6.3డిగ్రీ సెంటీ గ్రేడ్ నమోదు**



**హైదరాబాద్ డిసెంబర్ 12 పెన్ పవర్:**భాగ్యనగరంలో చలి వణికిస్తోంది, ఎముకలు కొరికేలా చలి తీవ్రత మారింది. హైదరాబాద్ లో సాధారణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. తెల్లవారుజామున బయటకు రావాలంటే భయం వేస్తోంది. నీళ్లను ముట్టుకుంటే చాలు కరిచేస్తున్నాయి. జనం చలితో వణికిపోతున్నారు. శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాలలో 12 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ శివారులో శెరిలింగం పల్లి 6.3డిగ్రీ సెంటీ గ్రేడ్, మొయినాబాద్ వంటి శివార్లలో 5.4డిగ్రీ సెంటీ గ్రేడ్ ఇబ్రహీంపట్నంలో 6.3డిగ్రీ సెంటీ గ్రేడ్ నమోదయ్యాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు చలి గాలులు, పొగమంచుతో రహదారులు కమ్ముకుంటున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. పొగ మంచు, శీతల గాలుల కారణంగా రాత్రి పూట చలి ఎక్కువగా ఉంటుందని, రానున్న మూడు రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రాత్రి కంటే ఉదయం 4 గంటల ప్రాంతంలో చలి ఎక్కువగా నమోదవుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తుందని, వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఆదోని జిల్లా ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యమ ఆగదు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ పిలుపుమేరకు మంత్రాలయంలో మొదటి రోజు సుంకేశ్వరి గ్రామస్తులు స్వామినాథం, బాల స్వాముల ఆధ్వర్యంలో 20 మంది కూర్చున్నారు, దీక్షకు మద్దతుగా మంత్రాలయం దళిత సంఘ నాయకులు కయ్యోను , సుందరం, యోబు నెపోలియన్ రాయలసీమ సాధన సమితి వేదిక అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, వై ఎన్ రెడ్డి, పట్నం రాముడు, సుధాకర్ బిఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ కర్నూలు జిల్లా సాధన సమితి అధ్యక్షులు శేషాద్రి వీహెచ్పీఎస్ అధ్యక్షులు ఆర్ సత్యనారాయణ రెడ్డి , ఏపీ సి ఎల్ సి జిల్లా ఉపాధ్యక్షులు కే గణేష్, బీసీ నాయకులు బతకన్నా, ఎమ్మిగనూరు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, ఆదోని జేఏసీ నాయకులు కామ్లు గణేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమన్న, బేడ బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, బీఎస్పీ బోయ కన్వీనర్ బోయ రవికుమార్, బీసీ సంఘ నాయకులు దేవేంద్ర, బోయ విజేయుడు ఆటో యూనియన్ నాయకులు రాజు, బి ఎస్ ఎస్ నాయకులు ప్రసన్న , వైఎస్ఆర్సిపి స్టూడెంట్ యూనియన్ లీడర్ మహబూబ్,మాల మానాడు నాయకులు గడ్డం హుసేని తదితర సంఘ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అమ్రేష్ మాట్లాడుతూ ఆదోని డివిజన్ పశ్చిమ ప్రాంతం వలసలు నివారణ ప్రాజెక్టుల నిర్మాణం విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగైన వైద్యం మెరుగైన రోడ్లు నిర్మాణం ప్రజలకు అందుబాటులో రావాలంటే జిల్లాతోనే సాధ్యమని అన్నారు, తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని అన్నారు. ఈ దీక్షకు రాజకీయ, వామపక్ష పార్టీలు వివిధ సంఘ నాయకులు ప్రజలు అందరూ మద్దతుగా ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుదాసు కుమార్ రాజు రాజేష్ లోకేష్ దేవా చిన్న బాలస్వామి ఆదామ్ కుమారస్వామి నరసింహస్వామి వీర ప్రతాపరెడ్డి మరియు తదితరలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ కన్నుమూత

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్(90) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. శివరాజ్ పాటిల్ మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. శివరాజ్ పాటిల్ మృతి తనను కలిచి వేసిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. లాతూరు ప్రాంతంలోని చాకూర్ గ్రామంలో 1935 అక్టోబర్ 12న జన్మించారు. అప్పట్లో లాతూరు హైదరాబాద్ స్టేట్‌లో ఉంది. బాంబే యూనివర్సిటీలో పిజి చేశారు. 1963లో విజయ పాటిల్‌ను వివాహం చేసుకున్నారు. శివరాజ్ పాటిల్, విజయ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లాతూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎంపి గెలిచి ప్రజలకు సేవలందించారు.

## పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు

**హైదరాబాద్ పెన్ పవర్:**సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగము మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్కే బషీర్ అహ్మద్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగార్జునసాగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ వారు ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను, భవిష్యత్ తరాలను భవిష్యత్తు తరాలకి ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే వనరులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా వనరుల నిర్వహణలో నీటి ప్రాముఖ్యతను పర్యావరణహిత వస్తు ఉత్పత్తిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీ ఎస్. శివనాగిరెడ్డి మాట్లాడుతూ శక్తిని సృష్టించలేము నాశనం చేయలేము ఒక రూపం నుంచి ఇంకొక రూపం వరకు మార్చేటప్పుడు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి చేయాలి అని వివరించారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. బుచ్చయ్య మాట్లాడుతూ ఒక కుటుంబము ఒక ఉద్యమదారుడు అనే నినాదంతో విద్యార్థినీ విద్యార్థులు సొంత వ్యాపారాన్ని ప్రారంభించాలని అదేవిధంగా పర్యావరణహిత వస్తువులను పర్యావరణ వస్తు ఉత్పత్తిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ కే రాజన్న, ఎస్. మహేశ్వర్ రెడ్డి, టీ. ఇందిరా ప్రియదర్శిని, కుమారి షాహిదా, డాక్టర్ వై కిరణ్ కుమార్, మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**హైదరాబాద్ పెన్ పవర్:** నపర్తి మండలం చిట్యాల.గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోగుల ప్రత్యూష కి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో గత టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాన్ని పట్టించుకోలేక సర్వనాశనం చేశారని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. చిట్యాల సర్పంచ్ అభ్యర్థి పోగుల ప్రత్యూష ని గెలిపించుకునే బాధ్యత మీది చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే మేగా రెడ్డి చిట్యాల ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## వనపర్తి జిల్లాలో బిజెపి పార్టీ బలం పెంచుకుంటుంది

**వనపర్తి: పెన్ పవర్:**వనపర్తి జిల్లాలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలవడం జరిగిందని రెండో విడత కూడా బిజెపి పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుస్తారని బీజేపీ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఉందే కోటి కౌసల్య అంజి ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటి విడత బిజెపి పార్టీ దేవా వనపర్తి జిల్లాలో బిజెపి పార్టీ బలం పెంచుకుంటుంది. మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బిజెపి ఘనవిజయం సాధించింది అని బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఉందే కోటి కౌసల్య అంజి తెలిపారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధుల కింద 100% నిధులను గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన అభ్యర్థి ఉపయోగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేయాలని 1500 కోట్లు రెండు సంవత్సరాలలో నిధులు విడుదల కాలేదని సర్పంచులు ఎన్నికైన అభ్యర్థులు ప్రజలకు అండగా ఉపయోగపడే కార్యక్రమాలు పనులు చేయాలని కోరారు.

# పంచాయితీ ఎన్నికల్లో రేవంత్ సత్తా

### టఫ్ ఫైట్ ఇచ్చిన బీఆర్ఎస్




**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణలో జరిగిన తొలివిడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల హవా స్పష్టంగా కనిపించింది. అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఏకగ్రీవాలను కూడా కలుపుకొని కాంగ్రెస్ మద్దతుదారులు 2,383 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. సిద్దిపేట జిల్లా మినహా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుచుకుంది. ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారు సర్పంచులు కావడంతో తొలి విడత ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి తొలి గోల్ కొట్టారని కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటోంది. పలు చోట్ల ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీ గట్టిపోటీ ఇచ్చింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన 1,146 మంది సర్పంచ్ అయ్యారు. బీజేపీ 200 లోపు స్థానాలు నెగ్గింది. ఈ విడతలో స్వతంత్ర అభ్యర్థులు 455 పంచాయతీల్లో విజయం సాధించగా, వీటిలో సీపీఎం 14, సీపీఐ 16 చోట్లకు పైగా కైవసం చేసుకున్నాయి. చలిగాలులు వీస్తున్నప్పటికీ, ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం ఆరు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పంచాయతీ ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలైంది. కొందరు వృద్ధులు అంబులెన్స్‌లో పోలింగ్ కేంద్రాలకు రాగా, పసి పిల్లలతో మహిళలు, దివ్యాంగులు సైతం పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేశారు. మొత్తం 53,57,277 మందికి గాను 45,15,141 మంది ఓటు వేశారు. వీరిలో అత్యధికంగా మహిళలు 23,15,796 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, పురుషులు 21,99,267, ఇతరులు 78 మంది తొలి విడత ఎన్నికల్లో ఓటు వేశారు. తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరిగిన ప్రాంతాల్లో 396 పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 3,834 సర్పంచి, 27,678 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 84.28 శాతం ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యల్పంగా 71.79 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్‌కు గట్టి పట్టున్న నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది.

**ఏ జిల్లాల్లో ఎవరిది ఆధిపత్యం..**

కొన్నిచోట్ల ఓట్ల లెక్కింపులో స్వల్ప తేడా ఉండడం రెండు, మూడుసార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. దీంతో లెక్కింపు అర్ధరాత్రి దాటాకా కూడా ఓట్ల లెక్కింపు కొనసాగింది. నల్గొండ, యాదాద్రి, ఖమ్మం, ములుగు, మెదక్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు ఎక్కువ పంచాతీయల్లో విజయం సాధించారు. సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ సత్తా చాటి ఎక్కువ స్థానాలు నెగ్గింది. మహబూబ్‌నగర్, వనపర్తి, హనుమకొండ, మహబూబాబాద్, భద్రాద్రి, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టిపోటీ ఇచ్చింది. వార్డు సభ్యుల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయం సాధించారు. మొత్తంగా చూస్తే తొలి విడత ఎన్నికల్లో బీఆర్ఎస్ కంటే రెండు రెట్ల స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగు గెలుపొందారు

# బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి....

**హైదరాబాద్ పెన్ పవర్:**సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..
వనపర్తి జిల్లాదేవరకద్ర నియోజకవర్గం
కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రామచంద్రయ్య యాదవ్ కి మద్దతు గా సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారుఅనంతరం
జంగమాయపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం



జరిగిందిఅనంతరం మాట్లాడుతూ స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు కలిసి కట్టుగా
పనిచేయాలన్నారుబీఆర్ఎస్ పాలన లో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందికాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో గ్రామాలలో చేసింది ఏమి లేదు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ప్రేమే గెలిచింది.. తల్లిపై కూతురు గెలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు కూడా వచ్చేశాయి. డిసెంబర్ 11 గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించగా.. అర్ధరాత్రి 2 గంటల వరకు ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పంచాయతీ ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో చిత్ర విచిత్ర సంఘటనలు వెలుగు చూశాయి. వీటిలో ఓ చోట మాత్రం రసవత్తర పోరు జరిగింది. కారణం అక్కడ తల్లి, కుమార్తెలు ఇద్దరు బరిలో నిలవగా.. కుమార్తె విజయం సాధించింది.అసలు మ్యాటర్ అది కాదు ఇక్కడ. సదరు కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని.. తల్లిదండ్రులు ఆమెను ఇంటి నుంచి పంపేశారు. కొన్నాళ్లుగా మాట్లాడటం లేదు. అలాంటిది తల్లి, కుమార్తె ఇద్దరు సర్పంచి పదవికి పోటీ పడటం ఆసక్తికరంగా మారగా.. చివరకు పంచాయతీలో కూడా ప్రేమే విజయం సాధించి.. కుమార్తె గెలిచింది. ఈ సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో వెలుగు చూసింది.తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు తల్లి కూతుర్లు సర్పంచ్ పదవి కోసం పోటీ పడ్డారు. గ్రామానికి చెందిన పల్లెపు సుమలత ప్రేమ వివాహం చేసుకొని అదే ఊరిలో నివాసం ఉంటోంది. తల్లి శివరాత్రి గంగవ్వ కూడా అదే గ్రామంలో ఉంటుంది. ప్రేమ వివాహం చేసుకోవడం వల్ల కూతురుతో మాటలు లేవు. వీరి గ్రామంలో సర్పంచ్ పదవికి బీసీ మహిళ రిజర్వేషన్ రాగా.. ఇద్దరు తల్లి కూతుర్లు బరిలో నిలిచారు. దాంతో, వీరిద్దరి మధ్య ప్రచార పోరు హోరాహోరీగా నడిచింది.తనని గెలిపించాలని తల్లి, కూతుర్లు ఎవరికి వారే ప్రచారం నిర్వహించారు. చివరికి తల్లిపై కూతురు నెగ్గింది. 91 ఓట్ల మెజారిటీతో సుమలత తన తల్లిని ఓడించింది. తల్లి శివరాత్రి గంగవ్వ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి కాగా.. సుమలత కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి. తల్లి కూతురు మధ్య పోటీలో కూతురు విజయం సాధించడం ఆసక్తికరంగా మారింది. ఈ విజయంపై సుమలత మాట్లాడుతూ.. గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పుకొచ్చింది. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తానని తెలిపింది.

ఇదిలా ఉంటే.. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో హస్తం పార్టీ హవా చాటింది. మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో.. ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. ఒక్క సిద్దిపేట జిల్లాలో తప్ప.. మిగిలిన అన్ని ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది. అధికార పార్టీకి పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బీఆర్ఎస్ తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 1,146 స్థానాల్లో గెలుపొందింది. 455 చోట్ల స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు

# ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘాట్‌రోడ్డులో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చింతూరు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఘటనపై స్పందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు పరిహారం ప్రకటించాయి.ప్రమాదం జరిగిందని తెలిసి హుటాహుటిన ఘటనాస్థలికి మంత్రులు అనిత, సంధ్యారాణిలు బయలుదేరి వెళ్లారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం చింతూరు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి బాధితులను మంత్రి అనిత పరామర్శించారు. అనంతరం అనిత మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రమాదంలో చనిపోవడం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.2 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షల పరిహారం ఇవ్వనుందని తెలిపారు. అలానే క్షతగాత్రులకు కేంద్రం రూ.50 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షలు అందివ్వనుందని చెప్పారు. శీతాకాలంలో ఘాట్‌రోడ్డులో రాత్రి 10 నుంచి ఉ.6 గంటల వరకు వాహనాలు నిలిపివేస్తామని, గిరిజన ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగుపరుస్తామని చెప్పారు.

## రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు
## అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ

**సిద్దిపేట పెన్ పవర్:**రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రక్రియలో భాగంగా అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియజిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారుజిల్లాలోని అక్కన్నపేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూరు దుబ్బాక, మీర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట 10 మండలాలలో 182 గ్రామాల్లో 1644 వార్డులకు సంబంధించి ప్రిసెండింగ్ అధికారులు 1973 మరియు అదనపు ప్రిసెండింగ్ అధికారులు 2436 మొత్తం 4409 అధికారులకు 1644 పోలింగ్ స్టేషన్ గాను ర్యాండమైజేషన్ ప్రక్రియ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించడం జరిగింది.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ర్యాండమైజేషన్ అనంతరం పిఒ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేయబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ గూర్చి శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# జేఎన్టీయూలో ప్రొఫెసర్ నమ్మించి మోసం

**హైదరాబాద్ పెన్ పవర్:**
విద్యార్థులకు మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక ప్రొఫెసర్, హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో దారుణానికి ఒడిగట్టాడు. అదే యూనివర్సిటీలో పనిచేసే ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళను ఉద్యోగం నుంచి తీసేస్తానని బెదిరించి.. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మోసం చేసిన ఆ కీచక ప్రొఫెసర్, బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.ప్రొఫెసర్ అంటే ఉద్యోగం కాదు.. అది ఒక పవిత్రమైన బాధ్యత. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే యువతకు పాఠాలు చెప్పి.. మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక వ్యక్తి.. ఇంతటి నీచమైన పనులకు పాల్పడటం క్షమించరాని నేరం. విద్యాబుద్ధులు నేర్పే ఆలయం లాంటి విశ్వవిద్యాలయంలో ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవడం.. యావత్ మానవత్వానికే సిగ్గుచేటు. హైదరాబాద్‌లోని ప్రముఖ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ లో జరిగిన ఒక ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.

**నమ్మించి మోసం...**

జేఎన్‌టీయూలో పనిచేసే ఒక ప్రొఫెసర్, అదే యూనివర్సిటీలో ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళపై దారుణానికి ఒడిగట్టాడు. వీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారమని నమ్మించి.. మొదట బాధితురాలిని తన బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత అసలు రంగు బయటపెట్టాడు.ఆ ప్రొఫెసర్.. నిన్ను ఉద్యోగం నుంచి తీసేస్తాను అంటూ నిత్యం బెదిరింపులకు పాల్పడుతూ.. ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. భయంతో ఆమె ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేకపోయింది. పని ఉందనే సాకుతో బాధితురాలిని అర్ధరాత్రి వరకు తన ఛాంబర్‌లో ఉంచుకోవడం.. దీనివల్ల ఆమె భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం.. చివరకు ఆ ప్రొఫెసర్ ఆమె కాపురాన్ని కూడా కూల్చేయడం జరిగింది.ఒంటరిగా ఉంటున్న బాధితురాలి నిస్సహాయతను అవకాశంగా మలుచుకున్న ఆ కీచక ప్రొఫెసర్, శారీరకంగా.. మానసికంగా మరింతగా వేధించాడు. రోజురోజుకూ ప్రొఫెసర్ వేధింపులు పెరిగిపోవడంతో.. వాటిని తట్టుకోలేకపోయిన బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఆఖరికి ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించగా.. కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.జేఎన్టీయూ లాంటి విద్యా సంస్థలో ఇలాంటి ఘటన జరగడంతో.. అక్కడ చదువుతున్న విద్యార్థులు.. పనిచేస్తున్న ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెసర్ వృత్తికి మచ్చ తెచ్చిన ఈ నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా ఉండాలంటే.. విద్యా సంస్థల్లో మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# పంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి,ఎలకతుర్తి మండలాల సర్పంచ్ లకు అభినందించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్: పెన్ పవర్:**సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటాం. గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామన్న మంత్రి.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ జరిగింది. గెలిచిన సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు శు భాకాంక్షలు.గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి ప్రజల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలి.

ప్రజా పాలన ప్రభుత్వం లో గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో మంజూరు చేసింది.రెండవ దశ త్వరలోనే ప్రారంభం అవుతాయి200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ ఇచ్చేలా చేయాలి.అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్తగా పేర్లు కూడా చేర్చాం ఇది నిరంతర ప్రక్రియనూతన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాంమన నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం. భీమదేవరపల్లి లో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.ఎలకతుర్తి లో 11 గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా గెలిచినప్పటికీ ఆయా పార్టీలనా నియోజకవర్గం లో 173 గ్రామ పంచాయతీ లకు 16 ఏకగ్రీవంగా గెలిచాడు.14 తారీకు చిగురు మామిడి ఎన్నికలు ఉన్నాయి17 హుస్నాబాద్, కోహెడ అక్కన్న పేట,సైదాపూర్ మండల ఎన్నికలు జరుగుతాయి. మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన



అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది. మిగిలిన మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండిముఖ్యమంత్రి కేబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నాం.నా తరుపున మీకు లేఖలు పంపించడం జరిగింది అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది అన్ని రంగాల్లో నెంబర్ ఉండేలా కృషి చేస్తున్నాం.గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని ఈ ప్రాంతానికి నీళ్ళు అందిస్తాం.వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాంనూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మేము కలిసి గ్రామాల అభివృద్ధికి పని చేస్తాం.నా నియోజకవర్గంలో ఉన్న 173 మంది సర్పంచ్ లకు పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై శిక్షణ ఉంటుంది.శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించండిదానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని వైస్ చాన్సలర్ ను కోరుతున్నజిల్లా మంత్రులం కలిసి ముఖ్యమంత్రి కోరుతాం.